క్లుప్తంగా

అంగన్‌వాడీల్లో పిల్లల సంఖ్య మరింత పెంచాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీల్లో పిల్లల సంఖ్య మరింత పెంచాలని అందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ఏసీడీపీఓ కె.రమ, సూపర్‌వైజర్ డి.ఊర్మిళ లను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కొండాపురం నర్సింహారావు, సీడీపీవో శాగంటి శైలజ, ఐసీడీఎస్ ఉద్యోగులు గీత, పద్మ ఉన్నారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

భువనగిరిటౌన్ : ప్రధాన పైపులైన్ మరమ్మతులు కారణంగా గురువారం నుంచి ఈనెల 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ డీఈ కరుణాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో ఆత్మకూరు(ఎం), యాదగిరిగుట్ట (28 గ్రామాలు, టెంపుల్ సిటీ, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ), ఆలేరు, గుండాల, తుర్కపల్లి (ఐదు గ్రామాలు), మోటకొండూరు, మోత్కూరు (మున్సిపాలిటీ పరిధిలోని రెండు గ్రామాలు) మండలాలకు తాగునీటిని సరఫరా చేయలేక పోతున్నామన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

క్రషర్ వేలం నిలిపివేయాలి

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం పెద్దగుట్ట ఆవరణలోని నీళ్లబండప్రాంతాన్ని రఫ్‌స్టోన్, రోడ్డు మెటల్ కోసం ఆన్‌లైన్ ద్వారా వేలం వేసే ప్రక్రియను రద్దు చేయాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు.క్రషర్ ఏర్పాటు చేయడం వల్ల వ్యవసాయ భూములు సేద్యానికి పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని, పశువులకు గ్రాసం కూడా దొరకదన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి, రైతులు చీర్క శ్రీశైలంరెడ్డి, యాదిరెడ్డి, పిసరి యాదిరెడ్డి, వనగంటి సత్యనారాయణ, కస్తూరి సత్యనారాయణ, రాయగిరి బాలరాజు,వట్టిపల్లి ధనుంజయ్య, క్లెం శేఖర్‌గౌడ్ ఉన్నారు.

ఉగ్రవాద దాడులను ఖండించాలి

భువనగిరి : కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ భువనగిరిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. వెంకట్ మాట్లాడారు. నిఘా వ్యవస్థను పటిష్టం చేసి సైనిక విభాగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, కోశాధికారి ముత్యాలు, కార్యదర్శులు స్వామి, గోపాల్, శ్రీనివాస్, రవికుమార్, రమణరావు, కరుణాకర్, సిద్ధులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట : ఏఐవైఎఫ్ జిల్లా కమిటీని బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వలిగొండ మండలం నర్సాపురం గ్రామానికి చెందిన ఎల్లంకి మహేష్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పేరబోయిన మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కొండూరి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, మొగుళ్ల శేఖర్‌రెడ్డి, ఎండీ నయీం, సహాయ కార్యదర్శిగా బొలగాని అశోక్, బెల్లి శ్రీకాంత్, కోశాధికారిగా సుద్దాల సాయికుమార్‌లను ఎన్నుకున్నారు.

చలివేంద్రం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో బుధవారం ఆవుల బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ జిల్లా నాయకుడు కేసారం కృష్ణారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి బైరు వెంకటేశ్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు ఆవుల మచ్చేందర్ పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలోని ఎస్సీకాలనీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తారాబాయి, పంచాయతీకార్యదర్శి రజిత, హెడ్‌కానిస్టేబుల్ రమేశ్ పాల్గొన్నారు.

సదర్శాపూర్‌లో..

మోత్కూరు : మండలంలోని సదర్శాపూర్ గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఉపేందర్ మాట్లాడుతూ కుల వివక్ష చూపినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారి రాజాలాబాయి, వైద్యాధికారి ఎం.హేమంత్‌కుమార్, గిర్దవార్ సుమన్, ఏఈఓ అశోక్, కుల పెద్దలు సమ్మయ్య, సూరారం భాస్కర్, పరమేష్, మహేష్, చెన్నయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో సర్కార్ విద్యార్థుల ప్రతిభ



ఆంజనేయులు దీపిక చందన శ్రీహిత అలేఖ్య ఫరీనా తరుణి ఉదయ్‌సాయి



రచ్చ సిరి చిటుకుల శివ నల్ల శ్రావణి రక్షిత పి. తేజస్విని డి.అర్చన పి. చరితశ్రీ జి. అశ్విని

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్వాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన తరుణి 535, నల్ల కీర్తి 526 మార్కులు రాయగిరి జెడ్పీహెచ్ఎస్ చెందిన కీర్తి యాదవ్ 532 మార్కులు సాధించారు.

యాదగిరిగుట్ట మండలంలో..

యాదగిరిగుట్ట: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బుధవారం ఉత్తమ ఫలితాలు సాధించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 260 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 253 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో శరత్ యామిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరిపల్లి పోచమ్మవాడకు పాఠశాలకు చెందిన ఫరీనాకు 545 మార్కులు, వంగపల్లి జెడ్పీ పాఠశాలకు చెందిన జి.రక్షిత 541 మార్కులు, మాసాయిపేట జెడ్పీ పాఠశాలకు చెందిన కె.మణికంఠ 535 మార్కులు, కాచారం జెడ్పీ పాఠశాలకు చెందిన సుంచు భానుప్రసన్న 527 మార్కులు, దాతారుపల్లి జెడ్పీ పాఠశాలకు చెందిన బి.అలేఖ్య 523 మార్కులు, యాదగిరిగుట్ట జడ్పీ బాలిక పాఠశాలకు చెందిన జి.దీక్షిత 513 మార్కులు, పెద్దకందుకూర్ జెడ్పీ పాఠశాలకు చెందిన ర్యాకల భారతికి 509 మార్కులు, యాదగిరిగుట్ట జెడ్పీ పాఠశాలకు చెందిన శృతి 503 మార్కులు సాధించినటట్లు తెలిపారు.

ఆత్మకూరు(ఎం) మండలంలో..

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుంచి మొత్తం 196 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా బుధవారం విడుదలైన ఫలితాల్లో 193 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని కొరటికల్, పల్లెర్ల, కూరెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఆత్మకూరు(ఎం) కేజీబీవి 100 శాతం ఫలితాలను సాధించాయి. ఆత్మకూర్ (ఎం) హైస్కూల్ చెందిన పర్కాల చరితశ్రీ 521 మార్కులు, రచ్చ సిరి 510, చె రుకు కార్తీక 507 మార్కులు సాధించారు. మండలంలోని కూరెళ్ల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన సోనూ 508మార్కులు సాధించారు.

ఆలేరు మండలంలో..

ఆలేరురూరల్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓ ఎర్ర లక్ష్మి బుధవారం తెలిపారు. ఆలేరు, కొలనుపాక, శారాజీపేట, శ్రీనివాసపురం, టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఆలేరుగురుకుల బాలికల(టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ఎస్) పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బొట్ల చందన-571, సీహెచ్.నందిని 548, జి.అశ్విని 548, ఆర్.అక్షర 545 , సీహెచ్.క్రిష్ణప్రియ 544 మార్కులు సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రసన్న 562, కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అర్చన 545, ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమయ 542 మార్కులు సాధించారు.

బీబీనగర్ మండలంలో..

బీబీనగర్ :మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 243మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 238మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సురేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గూడూరు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన శ్రీహిత 572మార్కులు, కొండమడుగు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన దివ్యప్రియ 549 మార్కులు సాధించారు. బీసీ గురుకుల పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ మాధవి తెలిపారు. పాఠశాలకు చెందిన మేఘన 582, సాత్విక 578మార్కులు సాధించారు.

భూదాన్‌పోచంపల్లి మండలంలో ..

భూదాన్‌పోచంపల్లి : మండలంలో 414 మంది విద్యార్థుల పదో తరగతి పరీక్షలు రాయగా గాను 405 మంది విద్యార్థులు పాసై 97.83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని జూలూరు, పెద్దగూడెం, జిబ్లక్‌పల్లి, వంకమామిడి జెడ్పీ హైస్కూల్, దేశ్‌ముఖిలోని బీసీ గురుకుల పాఠశాల్లో వందశాతం ఉత్తీర్ణత నమోదైంది. బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి బి.వెంకటేష్ 557 , మోడల్‌స్కూల్‌కు చెందిన షణ్ముఖ ప్రియ 549 మార్కులు, బీసీ గురుకుల పాఠశాలకు చెందిన చంటి 539 మార్కులు, పిలాయిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన కొమ్మన శ్రీజ 538, జెడ్పీహెచ్‌ఎస్ పోచంపల్లికి చెందిన సాయిచరణ్ 531, పోచంపల్లి జెడ్పీ బాలికల పాఠశాలకు చెందిన బింగి హాసిని 520 మార్కులు సాధించారు.

తుర్కపల్లిలో...

తుర్కపల్లి : మండలంలో మొత్తం 382 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 381 పాసై 99.74 శాతం ఉత్తీర్ణత సాధించిన ట్లు ఎంఈఓ మాలతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణత

మోటకొండూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని ఇక్కుర్తి, మాటూరు, అమ్మనబోలు, చాడ, ముత్తిరెడ్డి గూడెం గ్రామాల్లోని జెడ్పీ పాఠశాలలతో పాటు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు జి. దీపిక, 578, పి. తేజస్విని 563 మార్కులు సాధించారు.

గుండాల మండలంలో..

గుండాల : మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.4 శాతం ఉత్తీర్ణత సాధించారు. గుండాల, సుద్దాల, వెలమ్మజాల, సీతారాంపురం, అనంతారం జెడ్పీ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. చిటుకుల శివ 557, రొయ్యల వెన్నెల 538, పొన్నగాని శ్రావ్య 530 మార్కులు సాధించారు.

వలిగొండలో..

వలిగొండ : మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 97.4శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సుంకోజు భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పులిగిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన అంజన్‌కుమార్ 563 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

అడ్డగూడూరు మండలంలో..

అడ్డగూడూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మొత్తం కలిపి 99.41 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సబితా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి వర్షిత 544 మార్కులు సాధించింది.

బొమ్మలరామారంలో..

బొమ్మలరామారం : మండలంలోని 8 జెడ్పీ హైస్కూల్‌లతో పాటు కేజీబీవీ, మోడల్ స్కూల్‌లు కలసి 368 మంది పరీక్షలు రాయగా 348 మంది వి ద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని చీకటిమామిడి మహాత్మ జ్యోతిభా పూలే బీసీ గురుకుల పాఠశాలకు చెందిన టి. అంజనేయులు 579 మార్కులు, మోడల్ స్కూల్‌కు ఎం. ఉదయ్ సాయి 562 మార్కులు సాధించారు.

పది పాఠశాలలో వందశాతం..

రాజాపేట : మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా పది ఫలితాలలల్లో 10 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి చందా రమేష్ తెలిపారు. బేగంపట గ్రామంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నల్ల శ్రావణి 551 మార్కులు, రాజాపేట బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన చింతల హాసిని 548 మార్కులు సాధించారు.

మోత్కూరు మండలంలో

మోత్కూరు : పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 98.08 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 63 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 63 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ శారద తెలిపారు. పి.శ్యామ్‌ప్రసాద్ 568, ఎం.కార్తీక్ 536, బి.కళ్యాణ్‌రామ్ 522, ఎల్.కార్తీక్ 521, ఎస్.స్వస్తిక్ 515 మార్కులు సాధించారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 88 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి తెలిపారు.డి.అర్చన 541, కె.శివాని 540, ఎ.అక్షయశ్రీ 538, పి.రోష్న 510, బి.సుష్మశ్రీ 502, ఎస్.గణేష్ 501, మార్కులు సాధించారు. కస్తూరిబా పాఠశాలలో 41 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 39 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రత్యేక అధికారి జి.యాదన్న తెలిపారు. భానుశ్రీ 507, ఎండీ రిజ్వానా 500 మార్కులు సాధించారు.

రామన్నపేట మండలంలో..

రామన్నపేట : మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 172మంది విద్యా ర్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కాగా 165మంది ఉత్తీర్ణత మండల విద్యాధికారి జి.జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంద్రపాలనగరం, సిరిపురం, జనంపల్లి, కొమ్మాయిగూడెం, ఎన్నారం, దుబ్బాక గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణతను సాధించాయి. వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన దేశబోయిన వర్షిత్ 549మార్కులు, రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వి.వర్షిని 533 మార్కులు సాధించారు. మండలంలోని జనంపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. బచ్చలి అలేఖ్య 562, కొత్త అఖిల 558, బొంత అర్చన 555మార్కులు సాధించారు. 72మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 45 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్. రాజా తెలిపారు.

చౌటుప్పల్ మండలంలో 97.4శాతం ఉత్తీర్ణత

చౌటుప్పల్ : మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు కలిపి మొత్తం 1165మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా 1135 మంది విద్యార్థులు పాసయ్యారు. మండలంలో 97.4శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో గురువారావు తెలిపారు. మండలంలోని తెలంగాణ బాలికల గురుకులం, కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ బాలికల గురుకులానికి చెందిన ఎస్.కీర్తి 567 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: పది ఫలితాల్లో సంస్థాన్ నారాయణపురం బాలికల జెడ్పీ పాఠశాల, జనగాం, గుజ్జ, సర్వేల్ జెడ్పీ పాఠశాలతో కసూర్తిబా గాంధీ గురుకుల విద్యాలయాలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈవో శ్రీనివాస్ అభినందించారు.

'విజ్ఞాన్' విజయదుంధుబి..



విద్యార్థులను అభినందిస్తున్న విజ్ఞాన్‌స్కూల్ కరస్పాండెంట్ జలంధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

భువనగిరి : ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ విద్యారర్థులు విజయదుంధుబి మోగించారు. పాఠశాలలో 66 మంది విద్యార్థులకు 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఏడుగురు, 500కు పైగా మార్కులు సాధించిన వారు 23, 400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 58 మంది ఉన్నారు. పాఠశాలకు చెందిన అక్షయ 583 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పగిడాల జలందర్‌రెడ్డి, డైరెక్టర్ పురేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ అపర్ణ స్వాతి, ఉపాధ్యాయులు అభినందించారు.

మదర్ థెరిస్సా పాఠశాల విద్యార్థుల ప్రతిభ



స్వీట్ తినిపిస్తున్న కరస్పాండెంట్ సురేష్



పిన్నిం సారిక



వనమాల మల్లికార్జున్

భువనగిరి : పట్టణంలోని మదర్ థేరిస్సా పాఠశాలకు విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన శ్రేయా సురేష్ 569, పిన్నిం సారిక 561, వనమాల మలల్లికార్జున్ 555 మార్కుల సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ సురేష్ అభినందించారు.

సత్తా చాటిన 'సాధన'విద్యార్థులు



విజయ సంకేతం చూపిస్తున్న సాధన స్కూల్ కరస్పాండెంట్ జిట్టా ధనాప్‌రెడ్డి, విద్యార్థులు

భువనగిరి : పదో తరగతి ఫలితాల్లో సాధన హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన రిషిత 559, రోహి భేగం 555, ఫరీహా ఫాతిమా 554, అపూర్వ 551 మార్కులు సాధించారు. 11మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ జిట్టా ధనాప్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

మెరిసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ అఖిల

భువనగిరి: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. సీహెచ్ మల్లీక 543 మార్కులు, డి.సాత్విక, భార్గవి 540 మార్కులు, నివేదిత 538 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ అఖిల అభినందించారు. విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు.

చేనేత సదస్సును జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తడక వెంకటేశం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో మే 2న నిర్వహించనున్న చేనేత సదస్సును జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చేనేత నాయకుడు తడక వెంకటేశం అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలోని చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా చేనేత కార్మికులు, కళాకారులు, చేనేత వ్యాపారవేత్తలు సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, చింతకింది రమేశ్, సీత సత్యనారాయణ, కొట్టం కరుణాకర్‌రెడ్డి, భోగ విష్ణు, మెరుగు శశికళ, మస్కూరి నర్సింహ, సూరెపల్లి రవీందర్, యాదగిరి, రుద్ర సూర్యప్రకాశ్, బిట్ల గణేశ్, జోగు శ్రీనివాస్, స్వామి, నీలమ్మ పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయం ప్రజలందరిది : ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: అత్యాధునిక హంగులతో పునర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నియోజకవర్గ ప్రజలందరిదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడులో ఆధునీకరించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు ఆయన సతీమణి లక్ష్మితో కలిసి తెల్లవారుజామున గృహ ప్రవేశం చేసి పురోహితులతో హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని, అధికారం ఉన్నప్పుడు నలుగురికి సహాయ, సహకారాలు అందించాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరినీ ఆహ్వానించి భోజనం ఏర్పాటు చేశారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వొద్దు

ఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు ఇవ్వొద్దని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై అధికారులతోపాటు అన్ని మండలాల ముఖ్య నాయకులతో కలిసి మొదటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అనేక గ్రామాల్లో అనర్హులకు ఇళ్లు కేటాయించారని, నిజమైన పేదలకు ఇళ్లు కేటాయించలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓలు, ఆర్అండ్‌బీ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఉద్యమిస్తాం



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరి: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారులోని బొమ్మాయిపల్లి, హన్మాపురం గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఇంటి స్థలాల కోసం పేదలకు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అంతకు ముందు పార్టీ జిల్లా కార్యాలయం నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సోమన సబిత, జిల్లా కౌన్సిల్ సభ్యులు అభిలాష్, దాసరి లక్ష్మయ్య, పెంటయ్య, మల్లేశం, ఎండి బాబా,అమీర్, బాలమణి అలివేలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమ్లా నాయక్, మండల అధ్యక్షుడు పాశం సత్తి రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, బద్దం సంజీవ రెడ్డి, శివయ్య, సత్తిరెడ్డి, సత్యనారాయణ,పబ్బతి వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్‌లు బండి కృష్ణగౌడ్, టింగిల్‌కార్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పబ్బు యాదయ్య, బీమగాని నర్సింహ, ఎర్ర శంకరయ్య, పెద్దిరెడ్డి యాదగిరి, గరిసె జంగయ్య, రాజారాం, ఉడుతల వాసుదేవ్, వంగేటి జంగారెడ్డి, ఎర్ర లక్ష్మణ్‌గౌడ్, రాజు, శ్రీహరి, యాదగిరి, రెవెల్లి అశోక్ ఉన్నారు.


సామాన్య రైతుకు అర్థమయ్యేలా 'భూ భారతి'



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

భువనగిరిటౌన్ : సామాన్య రైతుకు కూడా సులభంగా అర్థమయ్యేలా భూ భారతి పోర్టల్‌ను రూపొందించినట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్య ఉన్న రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ భారతిని తీసుకొచ్చిందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, మందడి ఉపేందర్ రెడ్డి , ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, నాయబ్ తహసీల్దార్ కళ్యాణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



మోత్కూరు : బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మహాత్మా బసవేశ్వరుడి జయంతి వేడుకలను బుధవారం లింగ బలిజ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా జామచెట్లబావి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో లింగబలిజ సంఘం నాయకులు బాహుపల్లి విజయ్‌కుమార్, జుంజూరు భిక్షపతి, గుండా శేఖర్, కర్నె బసవయ్య, పట్వారి అంజయ్య, అకుల సోమయ్య, పట్వారి శివ, ఆరాని శేఖర్, చంద నాగరాజు, గోశెట్టి వీరసోమయ్య, ఇమ్మడి మహేష్, మడిగె భూమయ్య, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సయ్య, శ్రీహరి, నందకుమార్, భానుప్రకాష్, మహేష్, యాదయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సంఘసంస్కర్త బసవేశ్వరుడి జయంతి వేడుకలను బుధవారంవ ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐలు శోభ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను విమర్శించడం తగదు

రామన్నపేట : ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రులను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించడం తగదని రామన్నపేట మాజీ సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులకు రాజకీయరంగు పులమడం సమంజసం కాదన్నారు. సమావేశంలో ఎండీ జమీరొద్దిన్, రెహాన్, ఎండీ అక్రం, వనం చంద్రశేఖర్, రమేష్, బట్టె సంతోష్, లింగం, ఎండీ నాజర్ ఉన్నారు.

కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలి

బొమ్మలరామారం : అసంఘటిత రంగ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ పనులు చేస్తూ మృతి చెందిన కార్మికులకు రూ.25లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, సాయిలు, రాములు నగేష్, రాజప్ప,శ్రీనివాస్, పద్మ ,కవిత పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

భువనగిరి: గర్భిణులు, పుట్టిన పిల్లలకు ఏడాది వరకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని జిల్లా వ్యాధి నిరోధక అధికారి రామకృష్ణ సూచించారు. బుధవారం భువనగిరి మండలం బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఇమ్యూనైజేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం పల్లె దవాఖానను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిడిమియోలోజిస్ట్ నరసింహ, హెల్త్ అసిస్టెంట్ వసుధ, సురేష్‌కుమార్, రమాదేవి, లక్ష్మీ శోభ పాల్గొన్నారు.

ఆకుల ముత్యం గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నాయకుడు ఆకుల ముత్యం గౌడ్ విగ్రహాన్ని బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ముత్యం గౌడ్ సతీమణి, మాజీ సర్పంచ్ ఆకుల సరిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఉప్పలయ్య యాదవ్, గడ్డమీది రమేష్ గౌడ్, నాయకులు లగ్గాని రమేష్ గౌడ్, యాస అంజిరెడ్డి, గుమిడెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

చెరువు భూములు కాపాడాలి

రామన్నపేట : మండల కేంద్రంలోని వెంకటరామయ్య చెరువు కబ్జాకు గురి కాకుండా కాపాడాలని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కందుల హన్మంత్ కోరారు. బుధవారం పలువురు మత్స్యకారులతో కలిసి కబ్జాకు గురైన చెరువు శిఖం భూమి వద్ద నిరసన తెలిపారు. నిరసన తెలిపిన వారిలో కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, డైరెక్టర్‌లు రేపాక రాజు, పెద్దబోయిన మీనమ్మ, యాట ఇస్తారి, జవాజి శ్రీకాంత్, జినుకల రాములు, బోళ్ల సైదులు, బోళ్ల వెంకన్న, రేపాక పోచమ్మ, కందుల లలిత, రాములమ్మ, యాట భాగ్యమ్మ, పద్మ, మంగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

మోత్కూరు : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ డి.బాలాజీకి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ కొంగరి బాలరాజు, మండల ఉపాధ్యక్షులు జిట్ట మురళీ, కొంపెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.